# వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్

ప్లాట్ నెం:21, చిల్డ్రన్స్ పార్క్ వద్ద, శ్రీపురి కాలనీ, కాకాగూడ, కార్ఖానా, సికింద్రాబాద్-500015,
ఫోన్: 040-29301505, 040-29301506, 040-29301507,
వెబ్‌సైట్: www.vasaviclubs.org E-mail: vasaviclubs.org@gmail.com.




## వాసవి కుటుంబ సురక్ష పథకం- నార్మల్

**నూతన సభ్యత్వ దరఖాస్తు ఫారం**

**(అన్ని ఖాళీలను తప్పనిసరిగా నింపండి)**

మూడు నెలలలోపు తీసిన పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోను అతికించండి.

వి.కె.ఎస్.పి. అలాట్‌మెంట్ నెం:.....................

1. దరఖాస్తుదారు/సభ్యుని పేరు : Vn.................................................................
2. తండ్రి/భర్త పూర్తిపేరు : .................................................................
3. పుట్టిన తేదీ : .................................................................
4. గోత్రం : .................................................................
5. వాసవి క్లబ్స్ శాశ్వత సభ్యత్వ నెంబరు : .................................................................
6. హెూమ్ క్లబ్ వివరాలు : వాసవిక్లబ్ .............................................................
   క్లబ్ కోడ్:....................రీజియన్....................జోన్.............జిల్లా వి......ఎ.
7. సభ్యుని చిరునామా : .................................................................
   ఐ.డి. ప్రూఫ్: పాన్‌కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్ (ఏదో ఒకదాన్ని మార్క్ చేసి, జిరాక్స్ కాపీని జతచేయండి)
   అడ్రస్ ప్రూఫ్: ఆధార్/పాస్‌పోర్ట్ కాపీ/బ్యాంక్ పాస్‌బుక్ కాపీ (ఏదో ఒకదాన్ని మార్క్‌చేసి జిరాక్స్ కాపీని జతచేయండి)
   ఈమెయిల్ ఐ.డి : .................................................................
   ఫోన్ నెంబర్లు : సెల్ ........................(మార్చకూడదు)
   ల్యాండ్‌లైన్: ఎస్.టి.డి.............ఫోన్ నెంబరు.........................
   ఆధార్‌కార్డు నెంబరు : .................................................................
8. దిగువ పేర్కొన్న వ్యాధులతో బాధపడుతున్నారా/ గతంలో బాధపడ్డారా.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కాలేయం | ఊపరితిత్తులు | లేప్రసి | హెపటైటిస్ బి లేదా హెచ్ఐవీ/ఎయిడ్స్ | మూత్రపిండాలు | మెదడు |
| హెర్నియా | నాడీవ్యవస్థ | గుండెజబ్బులు | హైడ్రోసిస్ | క్యాన్సర్ | |

   పైన పేర్కొన్నవి కాక మరే ఇతర వ్యాధులతో బాధపడుతున్నారా/గతంలో బాధపడ్డారా?
   .........................................................................................................
9. నామినీ పేరు : .................................................................
10. నామినీ వయస్సు........................సభ్యునితో గల బంధుత్వం................................................
11. జమచేయాల్సిన ఖాతా వివరాలు (సమగ్రంగా చెల్లింపుల వివరాలు)

| | |
|---|---|
| చెల్లింపు వివరాలు: వ్యక్తిగత చెక్కు/హైదరాబాద్‌లో చెల్లించే విధంగా డిమాండ్ డ్రాఫ్టు క్లబ్ ద్వారా కొత్త దరఖాస్తు | జమచేయాల్సిన ఖాతా (సమగ్ర చెల్లింపు వివరాలు) |

నా ఆరోగ్యానికి సంబంధించి పైన ఇచ్చిన వివరాలు వాస్తవం.
వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ అమలుచేస్తున్న వాసవి కుటుంబ సురక్ష పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు చేసే మార్పులు చేర్పులకు కట్టుబడి ఉంటాను.
ఎప్పుడైనా వి.సి.ఐ. ఈ పథకానికి చేసే మార్పులు చేర్పులను ఆమోదిస్తానని తెలియజేస్తున్నాను.
నా దరఖాస్తును స్వీకరించాలని మరియు నెంబరు కేటాయింపు జరిపిన తేదీ నుంచి వాసవి కుటుంబ సురక్ష పథకంలో సభ్యునిగా చేర్చుకోవాలని అభ్యర్థిస్తున్నాను.

| | | |
|---|---|---|
| క్లబ్ అధ్యక్షుని సంతకం (తేదీతో)<br>సభ్యత్వ సంఖ్య: | ఐ.ఇ.సి. ఆఫీసర్ సంతకం (తేదీతో)<br>సభ్యత్వ సంఖ్య: | దరఖాస్తుదారుని సంతకం (తేదీతో)<br>సభ్యత్వ సంఖ్య: |



**వి.కె.ఎస్.పి. సభ్యత్వ ఆమోదం/ తిరస్కరణ విషయంలో నిర్ణయాధికారం వి.సి.ఐ.ది మాత్రమే**



**నియమ నిబంధనలకోసం తిప్పి చూడండి**

# వాసవి కుటుంబ సురక్ష పథకం (నార్మల్)

## నియమ నిబంధనలు

1. వి.కె.ఎస్.పి పథకంలో చేరే సమయానికి దరఖాస్తుదారుడు ఏదో ఒక వాసవిక్లబ్‌లో సభ్యుడై ఉండాలి. యాన్యువల్ యాక్టివిటీ ఫండ్‌ను ఏటా నిరంతరాయంగా చెల్లిస్తుండాలి. అతడు/ఆమె పేరు 1006 దరఖాస్తులో పేర్కొని వుండాలి (వి.సి.ఐ. సిబ్బందిని మినహాయించి). ఏదైనా కారణాలవల్ల హోమ్‌క్లబ్ మూసి వేసినట్లయితే బదిలీకి సంబంధించిన 1007వ నెంబరు దరఖాస్తు ఫారంను నింపడం ద్వారా ఏదైనా సమీప క్లబ్‌లో సభ్యుడిగా కొనసాగవచ్చు.
2. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీలోగా సభ్యుడు తన యాన్యువల్ యాక్టివిటీ ఫండ్‌ను తప్పనిసరిగా చెల్లించాలి.
3. కొత్త వి.కె.ఎస్.పి. సభ్యుడు రూ.3000 చెల్లించాలి (ఇందులో రూ.1000 వి.కె.ఎస్.పి. కార్పస్ ఫండ్‌కు, రూ.2000 వ్యక్తిగత అత్యవసర పూచీకత్తు ఖాతాకు జమచేయబడుతుంది). వ్యక్తిగత అత్యవసర పూచీకత్తు ఖాతాలో కనీస మొత్తం రూ.2000 ఉండేలా చూసుకునే బాధ్యత సభ్యుడిదే.
4. ఎ. వి.కె.ఎస్.పి. గుర్తింపు నెంబరు ఇచ్చే నాటికి సభ్యుడి వయస్సు 58 ఏళ్లలోపు ఉండాలి.
   బి. వి.కె.ఎస్.పి. గుర్తింపు నెంబరు కేటాయించిన తేదీనుంచి రెండేళ్ల కాలం తర్వాతనుంచి సభ్యుడికి పథకం ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయి. (ఆకస్మిక మరణానికి మినహాయింపు కలదు.)
5. (i). వి.కె.ఎస్.పి సభ్యుడు సహజసిద్ధ మరణానికి గురైతే మిగిలిన సభ్యుల ఒక్కొక్కరి ఖాతానుంచి రూ.100, ఆకస్మిక మరణమైతే రూ.200 చొప్పున తీసుకోవడం జరుగుతుంది.
   (ii). వి.కె.ఎస్.పి సభ్యుడి మరణానికి నెలరోజుల ముందు మొత్తం బకాయిలను ఒకేసారి ఖాతాలో జమచేసినట్లయితే, అటువంటి సభ్యుల క్లైమ్‌లు పరిష్కరించబడవు. సభ్యుడి మరణానికి ఒకరోజు ముందు లేదా మరణించిన రోజున చేసే చెల్లింపులు ఆమోదించబడవు.
6. ఏ సమయంలోనైనా వి.కె.ఎస్.పి. సభ్యత్వ ఖాతాలో బకాయిలు లేకుండా చూసుకునే బాధ్యత సభ్యులదే. బ్యాలన్స్‌కు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు చూసుకోవాలి. **ఏ సభ్యుడి వి.కె.ఎస్.పి బకాయి అయినా రూ.500 దాటినట్లయితే ఏవిధమైన నోటీసు ఇవ్వకుండానే వారి సభ్యత్వం రద్దవుతుంది.** అటువంటి సభ్యులు రూ.3000 చెల్లించి తిరిగి వి.కె.ఎస్.పి. సభ్యత్వం తీసుకోవచ్చు. అటువంటి వారిని కొత్తసభ్యులుగా వి.సి.ఐ. పరిగణిస్తుంది.
7. దరఖాస్తు దిగువ భాగంలోని కాలమ్‌లో సభ్యుడు తన నామినీ పేరును పేర్కొనాలి. ఒకవేళ సభ్యుడికంటే ముందుగానే నామినీ మరణం సంభవించినా లేదా మరే ఇతర కారణాలవల్ల నామినీ పేరును మార్చాలనుకున్నా, నిర్దేశిత ఫార్మాట్‌లో వి.సి.ఐ.కి లిఖితపూర్వకంగా తెలియజేయాల్సి వుంటుంది.
8. చిరునామా/ఫోన్ నెంబరు మారినట్లయితే జాప్యం లేకుండా వి.సి.ఐ.కి లిఖితపూర్వకంగా తెలియపరచాలి.
9. (ఎ). నామినీకి చెల్లించే మొత్తం పథకంలో డెత్ క్లైమ్‌ను పరిష్కరించే తేదీ నాటికి చురుగ్గా ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి ఉంటుంది (అంటే వి.కె.ఎస్.పి. కంటింజన్సీ లియబిలిటీ అకౌంట్‌లో కనీస మొత్తం కలిగిన సభ్యుల సంఖ్య).
   (బి). ప్రమాదం కారణంగా మరణం సంభవిస్తే ఒక్కొక్క సభ్యుడు తన ఖాతానుంచి రూ.200 చెల్లించాలి. ఫలితంగా అటువంటి మరణాన్ని పొందిన సభ్యుడికి చెల్లించే మొత్తం సాధారణ మరణం పొందిన సభ్యుని కంటే రెట్టింపు ఉంటుంది.
   (సి). ఆత్మహత్య మరణాలకు వి.కె.ఎస్.పి. ప్రయోజనాలు వర్తించవు.
   (డి). మానసిక వికలాంగులు ఈ పథకంలో చేరేందుకు అనర్హులు.
   (ఇ). పథకంలో చేరేసమయంలో సభ్యుడు ఒకవేళ తనకున్న వ్యాధుల వివరాలను గోప్యంగా ఉంచినట్లయితే, మరణానంతరం జరిపే విచారణలో అసలు విషయం వెల్లడైతే, సదరు సభ్యుడికి వి.కె.ఎస్.పి. ప్రయోజనాలు అందవు. (దరఖాస్తులోని 8వ కాలమ్‌ను తప్పనిసరిగా నింపాలి).
10. అంతర్జాతీయ అధ్యక్షులు లేదా వారు నియమించిన కమిటీ క్లైమ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందితేనే క్లైమ్ మొత్తం చెల్లించడం జరుగుతుంది.
11. వి.కె.ఎస్.పి. సభ్యత్వ దరఖాస్తును ఆమోదించడం/తిరస్కరించడం వి.సి.ఐ. విచక్షణాధికారానికి లోబడి వుంటుంది.
12. ఈ పథకానికి సంబంధించిన ఏవిధమైన వివాదాలైనా హైదరాబాద్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
13. **సభ్యులు గుర్తుంచుకోవాల్సిన అతిముఖ్యమైన అంశం:** సభ్యులు తమ చెల్లింపుల వివరాలను వి.సి.ఐ.కి ఈ-మెయిల్ (vksp.vci@gmail.com)ద్వారా చెల్లింపు జరిపిన వారంలోగా తెలియపరచాలి. ఇకనుంచి మీరు జరిపే చెల్లింపులు ఈ క్రింది బ్యాంకు ఖాతాలో జమచేయాలి.

(State Bank of India, Gandhi Nagar Branch, Hyderabad
A/C No.33831961476, IFS Code : SBIN0011660)

×
దరఖాస్తుదారుని సంతకం

---

**కార్యాలయ వినియోగం కోసం**

**దరఖాస్తులోని తప్పొప్పుల పరిశీలన జరిగింది.** **ఆమోదించబడినది/తిరస్కరించబడినది**

2 3

| | | | |
|---|---|---|---|
| **సిబ్బంది** | **సి.ఇ.ఒ.** | **వి.కె.ఎస్.పి. ఛైర్మన్** | **అంతర్జాతీయ అధ్యక్షులు, వి.సి.ఐ.** |
| **తేదీ:** | | | **తేదీ:** |

**వి.కె.ఎస్.పి. ఇన్‌చార్జ్ సంతకం:.......................................................**